Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ గురువారం 20.06.2024

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అగ్నిప్రమాదం!

* ఆగి ఉన్న రైలు బోగీల్లో చెలరేగిన మంటలు
* వాషింగ్‌కి వెళ్లి ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న అదనపు ఏసీ బోగీలో షార్ట్ సర్క్యూట్
* ప్రమాదం సమయంలో రైలు బోగీల్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం



## కించపరిచేలా 'రామాయణ' స్కిట్.. విద్యార్థులకు భారీ జరిమానా..




హిందువులు ఎంతో పవిత్రంగా భావించే "రామాయణాన్ని" కొందరు విద్యార్థులు అవమానకరంగా మార్చారు. ఐఐటీ బాంబేకి చెందిన విద్యార్థులు ఆర్ట్ ఫెస్టివల్‌లో భాగంగా "రాహోవన్" అనే నాటకాన్ని ప్రదర్శించడం వివాదాస్పదమైంది. భారతీయ ఇతిహాసం 'రామాయణం'పై ఆధారపడిన ఈ నాటకంలో శ్రీరాముడిని కించపరిచేలా, హిందూ సంస్కృతిని అగౌరవపరిచేలా స్కిట్ చేశారు. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.అన్ని వైపుల నుంచి విమర్శలు రావడంతో ఐఐటీ బాంబే దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఈ నాటకాన్ని ప్రదర్శించిన విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.1.2 లక్షల జరిమానా విధించింది. సెమిస్టర్ ఫీజుకు దాదాపుగా సమానమైన జరిమానాతో పాటు గ్రాడ్యుయేట్ చేసిన విద్యార్థులు జింఖానా అవార్డుల్లో ఎలాంటి గుర్తింపు పొందరని, దీంతో పాటు వీరి జూనియర్స్ ఒక్కొక్కరు రూ.40,000 జరిమానా విధించడంతో పాటు హాస్టల్స్ నుంచి నిషేధించబడ్డారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గోల్కొండ, సికింద్రాబాద్, లాల్ దర్వాజ దేవాలయాల కమిటీ సభ్యులు

* ఆషాఢ మాసం బోనాల నేపథ్యంలో ముఖ్యమంత్రికి ఆహ్వానం అందించిన కమిటీ సభ్యులు
* ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు







## ఎన్నికల ఫలితాలు

### చాలా ఆశ్చర్యానికి గురిచేశాయి-జగన్

తెలంగాణవీణ,తాడేపల్లి



వైసీపీ నేతల విస్తృతస్థాయి సమావేశం
వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ నేతల భేటీ
ఎన్నికల ఫలితాలు చాలా ఆశ్చర్యానికి గురిచేశాయి-జగన్
ఇలాంటి ఫలితాలు చూసిన తర్వాత బాధ కలిగింది
ఫలితాలు చూసిన తర్వాత శకుని పాచికల కథ గుర్తొచ్చింది
శకుని పాచికల మాదిరిగా ఎన్నికల ఫలితాలు వచ్చాయి
కానీ ఆధారాలు లేకుండా మాట్లాడలేం-వైఎస్ జగన్
40 శాతం ఓట్లు మనకు వచ్చాయన్న విషయం మరిచిపోవద్దు
2019తో పోలిస్తే 10 శాతం ఓట్లు తగ్గాయి-జగన్
చంద్రబాబు మోసాలను, ప్రలోభాలను ప్రజలు గుర్తిస్తారు
2029లో వైసీపీని ప్రజలే అధికారంలోకి తెచ్చుకుంటారు

## పదవీ విరమణ ఉద్యోగులపై కీలక నిర్ణయం

సత్యమేవ జయతే


* రిటైర్ ఉద్యోగుల నుంచి రాజీనామాలు తీసుకోవాలి
* విధుల్లో చేరిన వారిని తొలగించాలని ఆదేశాలు
* అన్ని శాఖల హెచ్‌వోడీలకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు

## టీటీడీ మరో కీలక నిర్ణయం



* కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్ల పునరుద్ధరణ
* శ్రీవారి మెట్టు మార్గంలో దివ్యదర్శనం టోకెన్ల జారీ
* టోకెన్ తీసుకున్న భక్తులు 1200 మెట్టు దగర..
* కౌంటర్‌లో టోకెన్ స్కాన్ చేసుకోవాలన్న టీటీడీ
* దళారుల మోసాలతో పాత పద్ధతినే అమలు చేయాలని నిర్ణయం
* ప్రస్తుతం రోజుకు 2500 టోకెన్లతో ట్రయల్ రన్
* త్వరలో 6 వేల టోకెన్లకు పెంచనున్న టీటీడీ

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీ గణేశ్ ప్రమాణస్వీకారం






తెలంగాణవీణ,కంటోన్మెంట్

కాంగ్రెస్ నాయకుడు శ్రీ గణేశ్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ శ్రీ గణేశ్ చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన శ్రీ గణేశ్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పవన్



* ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి..
* ప్రజాక్షేత్రంలో ఎదిగిన క్రమం స్ఫూర్తిదాయకం-పవన్
* రాష్ట్రపతి ముర్ము సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి -పవన్

## సీఎం కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్.. తీర్పు రిజర్వ్

తెలంగాణవీణ,జాతీయం

లిక్కర్ స్కాం కేసులో తనకు బెయిల్ కావాలంటూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈడీ, కేజ్రీవాల్ లాయర్ల తరఫున వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఢిల్లీ సీఎం బెయిల్ దరఖాస్తును వ్యతిరేకిస్తూ, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్ వి రాజు, గోవా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ గోవాలోని హోటల్ బస కోసం నేరాల ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని రుజువు చేయడానికి ఈడీ వద్ద డాక్యుమెంటరీ ఆధారాలు ఉన్నాయని వాదించారు.

